ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం । 2 । జూలై । 2025 పేజీలు 5



వన మహోత్సవం.. కలెక్టర్ హాజరు

3




కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూలై 1.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న భద్రతా చర్యలు, కట్టుదిట్టమైన నిబంధనల అమలు ఫలితంగా ఈ సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గత సంవత్సరం 6 నెలల కాలముతో పోల్చితే గణనీయంగా తగ్గింది.

5

# కలెక్టర్ విస్తృత తనిఖీలు

**ఇందల్వాయి, ప్రజా జ్యోతి న్యూస్** ందల్వాయి మండల కేంద్రంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు జరిపారు. తహశీల్ కార్యాలయంతో పాటు రేషన్ షాపు, ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. స్థానికంగా గల గ్రామీణ పశు వైద్యశాలను సందర్శించి పనితీరును పరిశీలించారు. ముందుగా తహశీల్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 3480 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ వెంకట్ రావు తెలుపగా, దరఖాస్తుదారులకు రసీదులు అందించారా అని కలెక్టర్ ఆరా తీశారు. వచ్చిన అర్జీలను ఆయా కేటగిరీల వారీగా విభజిస్తూ ఆన్లైన్ లో వెంటదివెంట అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అనంతరం ఇందల్వాయి లోని 12 నెంబర్ రేషన్ దుకాణాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. లబ్దిదారులకు మూడు నెలలకు సంబంధించి ఒకేసారి అందించిన సన్న బియ్యం పంపిణీ పూర్తి స్థాయిలో జరిగిందా అని డీలర్ ను ప్రశ్నించారు. జూన్ నెలాఖరు నాటితోనే పంపిణీని పూర్తి చేశామని తెలుపగా, కలెక్టర్ రికార్డులలో వివరాలను పరిశీలించారు. అక్కడి నుండి కలెక్టర్ స్థానికంగా గల ఎరువుల పంపిణీ కేంద్రానికి చేరుకొని, ఎరువుల స్టాక్ ను పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులను కలెక్టర్ పలకరించి, అవసరమైన ఎరువులు సక్రమంగానే అందుతున్నాయా అని ఆరా తీశారు. ఎరువుల సరఫరా సంతృప్తికరంగా ఉందని రైతులు తెలుపగా, జిల్లాలో యూరియా సహా ఇతర అన్ని ఎరువుల నిల్వలు సరిపడా అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ భరోసా కల్పించారు.



ప్రస్తుత అవసరాలకు సరిపడా ఎరువులను మాత్రమే కొనుగోలు చేయాలని, ముందస్తుగానే ఎక్కువ నిలువలను సమకూర్చుకోవాలనే ఆదుర్దా వద్దని హితవు పలికారు. ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన ఎరువులను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. అక్కడి నుండి కలెక్టర్ గ్రామీణ పశు వైద్యశాలను సందర్శించారు. అవసాన దశలో ఉన్న భవనాన్ని గమనించి, అవసరమైన మరమ్మతులు చేయించాలని డాక్టర్ గంగా ప్రసాద్ కు సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనంతరావు,తహసిల్దార్ వెంకట్రావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వన మహోత్సవానికి డిఎండబ్ల్యూఓ దయానంద్, కిరణ్ గౌడ్

**బోర్లం బాన్సువాడ ఆర్ సి జూలై 01 (ప్రజా జ్యోతి)** తెలంగాణ బోర్లం మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాలలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి ఎం డబ్ల్యూ ఓ దయానంద్ , ఆర్ ఎల్ సి కిరణ్ గౌడ్ ప్రిన్సిపల్ ఎస్ ధనలక్ష్మి ,పాఠశాల బృందము మరియు విద్యార్థినీలు పాల్గొన్నారు. విద్యార్థినీలతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు, మరియు పాఠశాల తరగతులను పరిశీలించి విద్యార్థినిలకు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్నటువంటి గదులు పరిసరాలు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు . అనంతరం డి ఎం డబ్ల్యు ఓ దయానంద్ మాట్లాడుతూ విద్యార్థినిల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ పనిచేస్తున్న ప్రిన్సిపాల్ ధనలక్ష్మికి ఈ క్రెడిట్ దక్కుతుందని అన్నారు.

## సార్వత్రిక సమ్మెకు తరలిరండి

**బాల్కొండ ఆర్ సి జులై 1 ప్రజా జ్యోతి** నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండల కేంద్రంలో అంగన్వాడీ ,ఆశ వర్కర్లతో జరిగిన సమావేశంలో జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దామని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సిఐటియు జిల్లా నాయకులు కే . దేవగంగు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం కుదించటాన్ని నిరసిస్తూ మొత్తంగా అన్ని కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్, ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు, బిడికార్మికులు సమ్మెకు



పిలుపునివ్వటం జరిగిందని. అందువల్ల జరిగే సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని మిత్రులకు కనీసం నెలకు 26 వేలు వేతనం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. సమ్మెను విజయవంతం చేయటానికి సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది కన్వీనర్ గా ప్రమీల కోకన్వీనర్ గా లావణ్య, సభ్యులుగా గంగా లక్ష్మి, ఓంకార్ , లావణ్య లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో అంగన్వాడి యూనియన్ నాయకులు జ్యోతి, భాగ్య, మరియు అనురాధ ,సమత, సంధ్య, ఆశా వర్కర్లు హేమలత, లక్ష్మి లతా తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాల నిర్మాణ పనుల పరిశీలన

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూలై 1** మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా తాడ్వాయి మండల కేంద్రమును సందర్శించినారు. పర్యటనలో భాగంగా తాడ్వాయి గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ గృహ నిర్మాణం పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి నాణ్యతను పాటిస్తూ ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోని గృహప్రవేశాలు చేసుకోవాలని సూచించారు. అలాగే హౌసింగ్ మెజర్మెంట్ ప్రకారం మాత్రమే ఇండ్ల నిర్మాణం జరిగేలా చూడాలని, రెవిన్యూ అధికారులతో సమన్వయము చేసుకుంటూ ఉచిత ఇసుక సరఫరా కు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ డిప్యూటీ ఇంజనీర్ సుభాష్ ను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో, తహసిల్దార్, మరియు మండల ప్రత్యేక అధికారి పాల్గొన్నారు.






## పేదలకు దుప్పట్ల పంపిణీ

**బాన్సువాడ ఆర్ సి జూలై 1 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా బీర్కూరు మండల కేంద్రంలోని డాక్టర్ రమేష్ సీతాలే ఆర్ ఎం పి గా ప్రాక్టీస్ చేస్తూ ప్రజల మన్ననలను చూరగొంటున్నరు కోటగిరి మండలం పోతంగల్ గ్రామానికి చెందిన డాక్టర్ సితాలే రమేష్ జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా ప్రజా జ్యోతి ఆర్ సి ఆయనను పలకరించగా, ఆయన కొన్ని ఆసక్తికరమైన విషయాలు వెల్లడించారు సేవయే మాది ప్రతిఫలం ఆ భగవంతునిదని ప్రతి పనికి ధనము ముఖ్యం కాదని ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలు అనారోగ్య బారిన పడినప్పుడు వారికి వైద్యం చేస్తూ నాకు దేవుడు ఇచ్చిన దాంట్లో వారికి కొంత నా వంతు సేవ చేస్తూ ముందుకు వెళుతున్నానని అన్నారు. చుట్టుపక్క రెండు మూడు మండలాల ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా, ముఖ్యంగా బ్లడ్ కావాలన్నా నిమిషాలలో స్నేహితుల ద్వారా ఏర్పాటు చేస్తానన్నారు నేను ప్రజలకు సేవ చేయడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఈ వృత్తి నాకు ఆనందం ఇస్తుందన్నారు.

## వైద్యాధికారులకు ఘనసన్మానం

**నిజాంసాగర్ జులై 1 ప్రజా జ్యోతి** వైద్య రూపంలో ప్రజలకు సేవలు అందించడం నా అదృష్టంగా భావిస్తున్నానని డాక్టర్ రోహిత్ అన్నారు. నిజాంసాగర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైద్యాధికారుల దినోత్సవం పురస్కరించుకొని %ూ్రఎజ% సిబ్బంది, ఆశా వర్కర్లు కలిసి వైద్య అధికారులుకు శాలువాతో సన్మానించారు. వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఓ మహాశక్తిగా ప్రజలకు సేవ చేస్తున్న వైద్యులందరికీ నమస్కరిస్తూ..వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



## వైద్య వృత్తి పవిత్రమైనది

**రాజంపేట జూలై 1 (ప్రజా జ్యోతి)** ప్రతి ప్రాణం విలువైనదని నమ్మి, ప్రజల జీవితాలను కాపాడే పరమ లక్ష్యంతో సేవలందిస్తున్న వైద్యులను సన్మానిస్తూ జాతీయ వైద్యుల దినోత్సవం రాజంపేట ఎల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ



హాస్పిటల్‌లో ఘనంగా నిర్వహించారు. భారత ప్రభుత్వం 1991లో జూలై 1న ఈ దినాన్ని అధికారికంగా జాతీయ వైద్యుల దినోత్సవంగా ప్రకటించింది. ప్రముఖ వైద్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, పశ్చిమ బెంగాల్ మొదటి ముఖ్యమంత్రి, భారతరత్న డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జయంతి సందర్భంగా ఈ రోజును జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి రాజంపేట సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఇట్టం సిద్ధిరాములు, బి.ఎం.ఎస్ డాక్టర్ ఇట్టం రవీంద్ర మోహన్, ఎమ్మెస్ జనరల్ సర్జన్ తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, “వైద్య వృత్తి అన్ని వృత్తులకంటే పవిత్రమైనది. మానవత్వానికి ప్రతిరూపంగా వైద్యులు సేవలు అందిస్తున్నారు. కరోనా మహమ్మారి సమయంలో వైద్యులు చేసిన సేవలు మరువలేనివి. ‘వైద్యో నారాయణో హరి’ అనే సామెతకు సార్ధకత చేకూర్చారు,” అని కొనియాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలు లక్షల రూపాయల ఖర్చు లేకుండా స్థానికంగా అందుబాటులో ఉన్న వైద్య సౌకర్యాలను వినియోగించుకోవాలని వైద్య నిపుణులు సూచించారు. రాజంపేట సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అత్యాధునిక పద్ధతులతో 24 గంటల అంబులెన్స్ సేవలతో పాటు, పేద మరియు మధ్యతరగతి ప్రజలకు నామమాత్ర ఖర్చుతో వైద్య సేవలను అందిస్తున్నట్టు తెలిపారు. అర్హత లేని వ్యక్తులు టెస్టులు లేకుండా మందులు ఇవ్వడంపై జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. చివరగా, కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులందరికీ జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.







## వన మహోత్సవం.. కలెక్టర్ హాజరు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూలై 1.** వన మహోత్సవంలో తాడ్వాయి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా తాడ్వాయి మండలంలో సందర్శించి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవాయిపల్లి ఆవరణలో మొక్కలు నాటడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో చెట్లు కీలక పాత్ర వహిస్తాయని వన మహోత్సవం కార్యక్రమం ద్వారా అందరు మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రాజు, ఎంపీడీవో, తహసిల్దార్, ఎంఈఓ, మండల ప్రత్యేక అధికారి పాల్గొన్నారు.



## బహిరంగ సభకు తరలి రావాలి

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జులై 1:** కామారెడ్డి హైదరాబాదు లాల్ బహదూర్ స్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షులుమల్లికార్జున ఖర్గే గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల తో పాటు కాంగ్రెస్ పార్టీ మరియూ అనుబంధ సంస్థల నాయకుల ను కార్యకర్తలను ఉద్దేశించి గొప్ప బహిరంగ సభ ఏర్పాటు చేయనైనది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి వర్గ సభ్యులు పార్లమెంట్ సభ్యులు శాసనసభ్యులు పాల్గొంటారు సమావేశానికి ప్రతి నియోజకవర్గం నుండి సుమారు 600 మంది కాంగ్రెస్ పార్టీ మరియు అనుబంధ సంస్థ లనాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుచున్నాము. కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ తెలిపారు పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, పంపరి లక్ష్మన్, రాజగౌడ్, లక్కపత్ని గంగాధర్, పడిహార్ కిరణ్ కుమార్, సుధాకర్ వున్నారు.

## పురుగుల మందు తాగి దంపతుల ఆత్మహత్య

### అనాథలైన ముగ్గురు చిన్నారులు

**రాజంపేట జూలై 01 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని శివాయిపల్లిలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. లింగంపేట్ మండలం కొరుపోలు గ్రామానికి చెందిన చాకలి సుజాత (30) మరియు ఆమె భర్త చాకలి గంగారం (35) కుటుంబ కలహాల నేపథ్యంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనలో వారి ముగ్గురు చిన్నారులు అనాథలుగా మిగిలారు. సుజాత, గంగారం దంపతులు వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. శివాయిపల్లిలోని రైతు ప్రభాకర్ రావు పొలంలో గత నెల రోజులుగా జీతంపై పనిచేస్తున్నారు. జూన్ 30, సోమవారం రోజున ఇంట్లో జరిగిన తీవ్ర వాగ్వాదం తర్వాత ఇద్దరూ పురుగుల మందు సేవించారు. పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు వారిని కామారెడ్డి ప్రభుత్వ



ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయగా, చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున ఇద్దరూ మరణించారు. ఈ దుర్ఘటనతో వారి ముగ్గురు చిన్నారులురామ్ చరణ్ (11), రేవతి (6), రితిక (2)అనాథలుగా మిగిలారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రాజంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

### ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్

# డాక్టర్ ఫరీదా బేగంకు సన్మానం



**కామారెడ్డి ప్రజాజ్యోతి టౌన్ జూలై 1.** జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వి.ఆర్.కె జూనియర్ మరియు ఒకేషనల్ కళాశాల,కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ ఫరీదా బేగం ను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ఆర్కె విద్యాసంస్థల సీఈవో డాక్టర్ జైపాల్ రెడ్డి, కామారెడ్డి రక్తదాతల దాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రపంచంలో డాక్టర్లు కు మాత్రమే భగవంతుని తరువాత భగవంతుని స్థానాన్ని ఇవ్వడం జరిగిందని,ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడుతూ ఆదర్శంగా నిలుస్తున్న వైద్యుల సేవలు వెలకట్టలేనివని అన్నారు.కరోనా వ్యాధి సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడం కోసం ప్రయత్నించి కొందరు డాక్టర్లు కరోనా వ్యాధికి బలి కావడం జరిగిందని వారి సేవలు చిరస్థాయిలో నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఫరీదా బేగం మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే ఉన్నత స్థాయి లక్ష్యాలను నిర్దేశించుకోవాలని దానిని సాధించడం కోసం సరియైన ప్రణాళిక,దృఢ సంకల్పం, కష్టపడే స్వభావం ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాన్ని అయినా అధిరోహించవచ్చునని సూచించారు.డాక్టర్ వృత్తిలోకి రావాలనుకునే విద్యార్థులు ఇప్పటినుండి సహనం,ఓపిక కష్టపడే తత్వాన్ని పెంపొందించుకోవాలని అప్పుడే విజయాన్ని సాధించగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శంకర్,డీన్ నవీన్ కుమార్,అధ్యాపకులు ప్రసన్న, శ్రీవాణి,సంజ్యోతి,శ్రీనివాస్, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొనడం జరిగింది..

## వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

### ఎమ్మెల్యే మదన్ మోహన్



**ఎల్లారెడ్డి జూలై- 1,( ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గెలవాలని, సర్పంచ్ లు, ఎంపీటీసీలు మన వాళ్లనే గేలిపించాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు.మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఏవీఎం గార్డెన్ లో జరిగిన నిజామాబాద్, జహీరాబాద్ పార్లమెంట్ లోని ముఖ్య నేతలు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ 2025 సంవత్సరంలో అంతా మంచే జరుగుతుందని, ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల గౌరవాన్ని మరింత పెంచుతానని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ బలోపేతానికి పని చేయాలని. ప్రజా పాలన ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గ్రామగ్రామాన ప్రతి ఇంట్లో అవగాహన కల్పించాలని కోరారు. ఇప్పటికే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ పూర్తి చేశామని, 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. మహిళలకు ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ , 500కి గ్యాస్ అందిస్తున్నాం అన్నారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందని, కొత్త రేషన్ కార్డులు వస్తున్నాయని, సంక్రాంతికి రైతు భరోసా ఇస్తామని చెప్పారు. సన్న వడ్లకి 500 బోనస్ ఇచ్చామని, వరి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు వేసామన్నారు. పాఠశాల విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచామని.. బీజేపీ , బీఆర్?ఎస్?లను ధీటుగా ఎదుర్కోవాలని కార్యకర్తలను కోరారు. గ్రామాల్లో ఉన్న సమస్యలపై ఆరా తీసి పలు అంశాలపై వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఉమ్మడి నిజామాబాద్ ఇంచార్జి మంత్రి సీతక్కను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**నాగిరెడ్డిపేట్,జులై01(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లోని మంజూరైన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారుల ఇంటి ఇంటికి వెళ్లి చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మండలంలో 32 మంది లబ్ధిదారులకు 32 లక్షల 3,712 రూపాయలను చెక్కులు మంజూరయ్యాయని మంగళవారం తాండూరు,అక్కంపల్లి,పోచారం గ్రామాలలో కళ్యాణ లక్ష్మి చెక్కులను ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు ఆయా గ్రామాల అధ్యక్షులు దేవకుమార్, హైమద్ ఏముల కిరణ్ కుమార్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## కోతులు, కుక్కల బెడదను నివారించండి

### బిజెపి నాయకుల వినతి

**ఎల్లారెడ్డి జూలై- 1(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి పట్టణంలో కోతులు, వీది కుక్కల బెడదను నివారణ చర్యలు చేపట్టాలని మంగళవారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలోని సిబ్బందికి బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి పట్టణం లో కోతులు, కుక్కల బెడద కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పిల్లలు, పెద్దలు అన్న తేడా లేకుండా దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని అన్నారు. వీటి దాడుల్లో గతంలో అనేక మంది ప్రజలు గాయపడ్డారని, కోతులు, కుక్కల దాడుల నుంచి పట్టణ ప్రజలకు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు అగల్ దివిటీ,రాజేష్ గారు మాజీ సర్పంచ్ బత్తిని, దేవేందర్, ప్రధాన కార్యదర్శి , కుచులకంటి,శంకర్ , శ్రీను ఉపాధ్యక్షులు, వంగపల్లి, కాశీనాథ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలను నిర్దేశించుకొని ఉన్నతస్థాయికి చేరాలి





**-డిఎల్పీవో సురేందర్**

**నాగిరెడ్డిపేట్,జులై01(ప్రజాజ్యోతి):** లక్ష్యసాధనతో విద్య నభ్యసించినప్పుడే ఉన్నత స్థాయికి ఎదుగుతారని డీఎల్పివో,మండల ప్రత్యేక అధికారి సురేందర్ అన్నారు.మంగళవారం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో నూతనంగా చేరిన ఆరో తరగతి విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన స్వాగత సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎల్పివో మాట్లాడుతూ ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో విద్యార్థులు సృజనాత్మకత, నైపుణ్యం పెంపొందించుకోవాలిసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని,ఆరో తరగతి విద్యార్థులకు స్వాగత విందును నిర్వహించాలనే వినూత్న ఆలోచన చేసిన ప్రిన్సిపాల్ రాంప్రసాద్‌ను ఆయన అభినందించారు.ఎంపీడీఓ ప్రభాకర్ చారి మాట్లాడుతూ పరిపూర్ణ ప్రణాళిక, శ్రమ ద్వారా విజయం సాధించాలని విద్యార్థులందరినీ ప్రోత్సహించారు పాఠశాల ఉపాధ్యాయుల బృందం సమిష్టి కృషితో పాఠశాల మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి ఆకాంక్షించారు. 6వ తరగతి విద్యార్థుల కోసం ప్రిన్స్ ఆఫ్ ది ఇయర్, ప్రిన్సెస్ ఆఫ్ ది ఇయర్ 2025-26 ను గుర్తించడానికి పోటీ నిర్వహించగా తంజమ్ముల్ ది ప్రిన్సెస్ ఆఫ్ ది ఇయర్‌గా,అఫ్షాన్ సమి ది ప్రిన్స్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రాం ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాంప్రసాద్, వివిధ మండల స్థాయి అధికారులు,6వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ః





## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగిరం

**ఎల్లారెడ్డి జూలై-1(ప్రజా జ్యోతి):** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంత మయ్యేలా చూడాలని ఎల్లారెడ్డి ఎంపీడీఓ ప్రకాష్ అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లును పరిశీలించారు. ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు జరిగితే లబ్ధి దారులకు ఆర్థికభారం ఉండద ని, నిబంధన ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు చేసుకోవాలని సూ చించారు. ఇల్లు నిర్మించు కుంటున్న లబ్ధిదారులను వివరాలు అడిగి తెలు సుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో ఎలాంటి అవకతవకలు జరిగితే సహించే ప్రసక్తే లేదన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి జ్యోతి తదితరులు ఉన్నారు.

## ఎస్‌హెచ్‌ఓగా మనోహర్ బాధ్యతల స్వీకరణ



**నాగిరెడ్డిపేట్,జులై 01(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా అధికారులు మనోహర్ ను నియమించారు.దింతో స్టేషన్ హౌస్ ఆఫీసర్(ఎస్‌హెచ్‌ఓ)గా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటివరకు ఇక్కడ ఎస్సై గా విధులు నిర్వహించిన మల్లారెడ్డి సోమవారం పదవీ విరమణ పొందడంతో ఆయన స్థానంలో పీసీ మనోహర్ ను గా జిల్లా అధికారులు స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా నియమించారు.



## పలు కుల సంఘాల వివిధ పనులకు ప్రారంభోత్సవాలు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూలై 1.** కామారెడ్డి జిల్లా దోమకొండ, కామారెడ్డి, బిబిపేట్ మండలాల్లో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆయన సొంత నిధులతో మంగళవారం పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. బిబిపేట్ మండలంలోని మాందాపూర్, దోమకొండ మండలంలోని సంగమేశ్వర్, దోమకొండ, కామారెడ్డి మండలంలోని రాఘవపూర్, క్యాసంపల్లి, ఉగ్రవాయి, శబ్దీపూర్, చిన్న మల్లారెడ్డి గ్రామాలలో పలుకుల సంఘాల రేకుల షెడ్లు, సంఘ భవనాలు, గ్రానైట్, సిమెంట్ ఇటుక, ఆలయాల నిర్మాణాలు ఇతర సంఘాల పనుల ప్రారంభోత్సవాలు చేశారు. కుల సంఘాలు పరిశ్రమగా ఉంటేనే పల్లెలు, పట్టణాలు బలోపితం అవుతాయని అన్నారు. దేవాలయాలతో రాబోయే తరానికి ఆధ్యాత్మికత, దేవుడి ఆశీస్సులు కలిగి జనజీవనం సుఖసంతోషాలతో గడపాలని ఉద్దేశంతోనే చిన్నపాటి పనులను నిర్వహించి వారికి సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు, ఆయా గ్రామాల కుల సంఘాలు, ప్రజలు పాల్గొన్నారు.





## మంత్రి సీతక్కకు సన్మానం

**రామారెడ్డి జూలై 1 (ప్రజాజ్యోతి)** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా, అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తో అన్ని మండలల యూత్ ప్రెసిడెంట్ లతో కలిసి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నూతన ఇంచార్జిగా రాష్ట్ర మంత్రి ధనసారి సీతక్క, పంచాయతీ రాజ్, గ్రామీణఅభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమం శాఖ మంత్రి ని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్మోహన్ రావు, రామారెడ్డి యూత్ అధ్యక్షుడు టిప్పర్ గణేష్, ఆయా మండలాల యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.



## జాతీయ వైద్యుల దినోత్సవం

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూలై 1.** జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని అఖిల ఆసుపత్రి ప్రముఖ వైద్యులు డాక్టర్ పుట్ట మల్లికార్జున్, డాక్టర్ పుట్ట భవాని లను సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం, దళిత బహుజన ఫ్రంట్ మాజీ జిల్లా అధ్యక్షులు రాజేందర్ మరియు సభ్యులు వైద్యులను శాలువాతో సత్కరించి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేసారు.ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, లీగల్ సెల్ అధ్యక్షురాలు న్యాయవాది షబానా బేగం,మహిళా అధ్యక్షురాలు సట్ల జమున, కామారెడ్డి జిల్లా ప్రతినిధులు కట్లకుంట రామచందర్, అన్వర్ గౌరీ,శ్రీకాంత్ (అభి)శ్రీనివాసరావు, ఎం.వి భాస్కర్, శ్రీనివాస్,రాజు, న్యాయవాది నరసింహ చారి,మొహమ్మద్ జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

**ఎంపీడీఓ ప్రభాకర్ చారీ**

**నాగిరెడ్డిపేట్,జులై01(ప్రజాజ్యోతి):** మండలంలోని వివిధ గ్రామాల్లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీఓ ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలన్నారు.ఇండ్ల నిర్మాణాలలో ఏదైనా ఇబ్బందులు తలేత్తుతే అధికారుల దృష్టికి తీసుకోరావలన్నారు బొల్లారం గ్రామంలో 13 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని అందులో 10 మంది లబ్ధిదారులు ఇందిరమ్మఇండ్ల నిర్మాణాలను ప్రారంభించారని ఆయన తెలిపారు.వారి వెంట పంచాయితీ కార్యదర్శి సంతోష్ ఉన్నారు.





# రోడ్డు ప్రమాదాలు తగ్గాయి



## 2024లో 317 .. 2025లో 282

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూలై 1.** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న భద్రతా చర్యలు, కట్టుదిట్టమైన నిబంధనల అమలు ఫలితంగా ఈ సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గత సంవత్సరం 6 నెలల కాలముతో పోల్చితే గణనీయంగా తగ్గింది. 2024లో 317 రోడ్డు ప్రమాదాలు జరుగగా 2025 లో 282 కి తగ్గించగలిగాము. ముఖ్యంగా మరణాల కేసులు 152 నుండి 120 కి అనగా 21% తగ్గుదల, మరణించిన వారి సంఖ్య 160 నుండి 125 కి అనగా 22% తగ్గుదల ఉన్నది. ఇది చాలా శుభసూచకముగా చెప్పవచ్చు.

ఈ గణాంకాలు రోడ్డు ప్రమాదాలను తగ్గించి వెలకట్టలేని విలువైన ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశముతో ప్రతీరోజు వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ మరియు లైసెన్స్ లేని వారిని, అతివేగంగా ప్రయానించు వారిని గుర్తించి చాలానాలు వేయడం వల్ల సాధ్యమయ్యాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

6 నెలల కాలములోనే 75,179 లైసెన్స్ లేనివారు, అతివేగంగా- 43,348, విత్ అవుట్ హెల్మెట్-16,340 డ్రంక్ అండ్ డ్రైవ్-5942 చలానాలు వేయడం జరిగింది. అదేవిధముగా 28 బ్లాక్ స్పాట్స్ గుర్తించి సంబంధిత రోడ్లు, శాఖల వారితో మాట్లాడి నివారణ చర్యలు తీసుకోవడం జరిగింది.అని జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర తెలిపారు.

### తగ్గిన దొంగతనం కేసులు

దొంగతనం కేసులు గత సంవత్సరం 259 కాగా ఈ సంవత్సరంలో 214 అయ్యి 17 % తగ్గించగలిగాము. ఇందులో ప్రజలందరికీ తగు జాగ్రత్తలు తెలియజేయడము మరియు ప్రజలతో మమేకమై గస్తీ దళాలు ఏర్పాటు చేయడం వలన సాద్యమయ్యింది.

తగ్గిన మహిళలపై వరకట్నపు వేదింపు కేసులు: గత సంవత్సంం 174 కేసులు కాగా ఈ సంవత్సరంలో 167 తగ్గినవి.

### జైలు శిక్షలు

ఈ సంవత్సంం ఇప్పటివరకు నిందుతులకు (06) కేసులలో జీవితఖైదీ శిక్షలు (12) కేసులలో 7 సం,, లోపు శిక్షలు పడినవి. ఇలా నేరాలుచేసిన వారి పై కఠినమైన చర్యలు తీసుకోవాడమే కాకుండా కచ్చితముగా శిక్షలుపడే విదముగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిపూర్ణంగా వాడుకోవడములో జిల్లా





పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది.అంతరాష్ట్ర పార్ధి గ్యాంగ్ పట్టివేత (11) మంది సభ్యులు ఒక ముఠా గా ఏర్పడి (పార్ధి గ్యాంగ్) రాత్రి సమయాల్లో జాతీయ రహదారులపై ఆగి ఉన్న వాహన దారులను లక్ష్యం గా చేసుకొని వాహనాల అద్దాలను పగులగొట్టి, వాహనదారులపై దాడి చేసి వారిని గాయపరిచి, బెదిరించి వారి వద్ద నుండి డబ్బులు, విలువైన వస్తువులను మొబైల్ ఫోన్ లను దొంగిలిస్తున్నారు. వీరిని అందరని మన జిల్లా పోలీసులు పట్టుకొని అరెస్ట్ చేయడం జరిగింది.

### ఫోన్స్ రికవరీ

సిఐఈఆర్ అప్లికేషన్ ద్వారా ఇప్పటివరకు పోగొట్టుకున్నవారి (3265) మొబైల్ ఫోన్స్ సుమారు 7 కోట్ల విలువ గల వాటిని రికవరీ చేసి బాధితులకు ఇవ్వడం జరిగింది. గత 6 నెలల కాలములోనే 452 రికవరీ చేయడం జరిగింది. రాష్ట్ర స్తాయిలో కమీషనరేట్స్ లో కాకుండా జిల్లాల పనితీరులో మన జిల్లా ప్రథమ స్థానంలో కలదు.

### కారుణ్య నియామకాలు.

గాంధారి పోలీస్ స్టేషన్ పరిదిలో ఘోర రోడ్డు ప్రమాద సంఘటనలో విధి నిర్వహణలో వడ్ల రవి, (కానిస్టేబుల్) అసువులుబాయగా అతని భార్య అయిన సౌఖ్య, అదేవిధముగా ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రమేష్, అనారోగ్యంతో చనిపోగా కుమార్తె మానస లకు కారుణ్య నియామకాలలో భాగంగా రెండు నెలల లోపే కాలములోనే జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ ఉత్తర్వులను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అందజేయడం జరిగింది.

### పారదర్శక బదిలీలు.

హెూంగార్డు నుండి ఏఎస్ఐ స్థాయి వరకు 192 మంది సిబ్బందికి కౌన్సిలింగ్ చేసి స్పౌస్, సీనియారిటీ, హెల్త్ గ్రౌండ్స్ పరిగణలోకి తీసుకొని బదిలీల ప్రక్రియ పారదర్శముగా పూర్తిచేయడం జరిగింది.

